

# ఎవరి ప్రసవ వేదన?

పాలంకి వెంకటరామచంద్రమూర్తి

'ఈ తొలిపురుడులోంచి కమల ఎలా గట్టెక్కుతుందో?' అని ఆదుర్దా పడుతోన్న సీతమ్మగారికి 'అల్లుడొచ్చాడ' నేటప్పటికి పుట్టెడు ధైర్యమొచ్చింది. తన కూతురు సుఖప్రసవం అవడానికి జగన్నాధరావింట్లో ఉంటే చాలను కుందా యిల్లాలు.

చుట్టు ప్రక్కలలో ఎక్కడా డాక్టర్లు లేని ఆ పల్లెటూళ్లో కమల పురుడు పోసుకోడ మంటే జగన్నాధరావుకు బెదురుగానే ఉంది. 'ఈ ఊళ్లో ఆడవాళ్లు నీళ్లాడటం లేదా? వీళ్లందరికీ ఏ డాక్టర్లొచ్చారు?' అన్న ప్రశ్న లాతనికి తట్టేయి కాదు. తన భార్య విషయంలో మాత్రం చాలా జాగ్రత్తగా ఉండాలను కున్నాడు.

అనుకుంటూనే చావిట్లో మడతమంచం మీద నడుం వాల్చేడు. కాలువగట్టంతా నడిచి అలసి ఉన్నాడేమో, వాలీ వాలడంలో ఆతణ్ని నిద్ర ఆవహించింది. పుట్ట బోయే చంటిబిడ్డ సంగీతాలు సరిగ్గా నిద్ర పట్టనుండా చేస్తాయని కాబోలు, భావికాలమంతకూ సరిపోయే టట్లు రాత్రి అంతా విశ్రాంతి తీసుకున్నా డాతడు.

కమలకు నలత రాత్రే ప్రారంభమైంది. ఇంకా పురుడు రాలేదని కంగారు పడుతోన్న సీతమ్మగారిని చూసినప్పుడు జగన్నాథానికి కూడా మనసులో అదురు కలిగింది. కాని ఆతడు మరుక్షణం లోనే ఊపిర్ని బిగ పట్టుకుని, 'ధైర్యం పురుష లక్షణం' అనుకుంటూ కమల ఉన్న గదిదగ్గరకు, మూర్తీభవించిన ధైర్యంలాగ బొమ్మ విరుచుకుని నడిచేడు.

ఆతడు, 'కొంచెం ధైర్యంగా ఉండు; ఫరవా లేదులే. ఓయ్?' అంటూ ఆమె కుత్సాహం కలిగించ బోయాడు. కమల ఆతడు దాచుకోడానికి ప్రయత్ని స్తోన్న ఆందోళనను గుర్తించక పో లేదు. ఓ చిరునవ్వు నవ్వింది. 'అనుకున్నంత ప్రమాదం లేద' ను కుంటూ ఆతడు పెళ్లాంతో బాతాఖానీ మొదలెట్టేడు. కథలు చెప్పేడు. శ్రీ కృష్ణ జనన్నాన్ని వర్ణించాడు. 'కలయో వైష్ణవ మాయయో' అన్న పద్యాన్ని చదివేడు. బాలెంత రాలగు కౌసల్యను గూర్చి కాళిదాసు వ్రాసిన శ్లోకాలను ఏకరువు పెట్టి, శ్లాఘించడం మొదలెట్టేడు. రాముడు జన్మించాడని విన్న దశరథుడు నిస్సంశయంగా పురిటింటిలోనికి పరవశుడై పరుగెత్తేడని చెబుతో, ఆ చక్రవర్తి పుత్రవ్యామోహాన్ని ప్రశంసించాడు.

తాను పడుతోన్న వేదనను మఱిపించాల నే ఉద్దేశంతో కబుర్లలోకి దిగిన తనభర్త ఆ పురాణ గోష్ఠిలో పడి, కాలక్షేపం చేసు కుంటున్నాడని సంతోషించింది కమల. ఆమె చాలా గుట్టు అయిన మనిషి. లోపల పడే బాధలో సహస్రాంశమైనా పైకి తెలియ నిచ్చేది కాదు. ఆపగలంతా అలాగే బాధపడిందామె.

రాత్రి పడింది. జగన్నాథం భోజనం చేసి మళ్లీ కమల గది దగ్గర కొస్తున్నాడు. ఆతణ్ని చూసి, సీతమ్మ గారి మేనగోడలు రంగమ్మ 'వెళ్లి పడుకోవోయ్. అవసర మైతే పిలుస్తాం' అంటూ చెప్పి, ఆతని మాట వినిపించు కోకుండానే, గదిలోపలి కెళ్లి తలుపు మూసేసింది. జగన్నాథరావు అక్కడే తచ్చాడడం మొద లెట్టేడు.

ఘడి యారం పది కొట్టింది. ఎఱుకల ముసలమ్మ కొంగు పరుచుకుని పురిటి గదిలోనే గుఱ్ఱు పట్టి నిద్ర పోతోంది. కూతురు బాధ చూస్తూన్న సీతమ్మ గారికి గుండె నీరై పోతోంది. రంగమ్మ మాత్రం నిశ్చలమైన మనస్సుతో లేడీ డాక్టరుకు మల్లే కమల ప్రక్కన కూర్చుంది.

మూలుగు వినపడు తోంది. జగన్నాథానికి ఏదో ఒక భయం పట్టుకుంది. భగవంతు డేమి చెయ్య దలచు కున్నాడో,? 'పిల్లలో! పిల్లలో!' అని పరిత పిస్తారే ఆడ వాళ్లు! ఈ నరక బాధ పడ్డాని కేనా? తొమ్మిది నెలలూ మోసి పునర్జన్మ ఎత్తి కన్న ఈ సంతానం తల్లి యొక్క ఋణం ఏమాత్రం తీర్చుకుంటుంది? పుంనరకాన్నుంచి తప్పిస్తాడన్న పుత్రుడు తల్లిని బ్రతికుండగానే నరక బాధ పెడుతోంటాడే ఒక్కొక్కప్పుడు!...తల్లిని తెలివి తక్కువ ద' నితోసి పారేసే వాళ్లు కొందరూ; పూట కరసోలెడు బియ్యం కొలిచిచ్చి, 'వేరే వండుకో, ముండకానా' అనే వాళ్లు కొందరూ.........

తన తల్లీ జీవించి ఉన్నట్లయితే జగన్నాథరావు ఆ రోజు నుంచీ నెత్తిమీద పెట్టుకుని పూజించడం ఆరంభించే వాడు.

మళ్లీ కమల మూలుగు వినిపించింది. తాను చేయవలసిన దేమిటి? ఏడీ. డాక్టరు? పది మైళ్ల దూరంలో ఎవడో ఒక డున్నాడుట. అక్కడకు వెళ్లి ఎవరు తీసుకొస్తారాయన్ని? ఇంతకూ ఆ అర్ధ రాత్రివేళ ఆయన బయలు దేరి వస్తాడా?...'ఆస్పత్రిలో పోయిద్దా మండే, పురుడు' అని ఎన్నిమాట్లు చెప్పినా అత్తగారు విందికాదు. ఏమిటో, ఆవిణ్ని అనడ మెందుకు? 'కమలను పంపించం' అని భీష్మించుకు కూచుంటే, ఆవిడ మాత్రం ఒప్పుకోక ఏం చేసేది.

తిరిగీ కమల మూలుగు వినిపించింది. కమల అప్పగారేనా వచ్చింది కాదు. ఊళ్లో యిల్లు. ఆవిడ మొగుడు వైద్యానికని దేశాలన్నీ తిరిగొస్తాడు. మరదలు ఆపద సమయంలో ఉందని తెలిసి కూడా ఇక్కడ కోమాటు రాకూడదు? జగన్నాథం తాను చేసినది గొప్ప పొరపాటనుకున్నాడు. దమ్మిడీ విలువలేని బి.ఏ. కి చదివేడు గాని మెడికల్ డిగ్రీ ఒకటి సంపాదిస్తే ఎంత బాగుండి పోను! తాను చదివిన షేక్స్పియరు ఈ సమయంలో ఏ విధంగా ఉపయోగిస్తుంది? తన 'డైనమిక్సు' 'ఆల్జిబ్రా' ఆవగింజంత మేలు చెయ్య గలవా? 'ఎస్ట్రానమీ' ఏంతో వల్లించాం, ఏమి లాభం? ఆతడ ప్రయత్నంగా ఆకాశం వైపు చూసే టప్పటికి చంద్రు డగుపించాడు. అందులో ఉండే మచ్చ వేడి అంటారు మనవాళ్లు. చంద్రుడు కూడా ఓమండలం. అందులో ఉన్న ఆమచ్చ పర్వతాలు. అవును. తన విద్యవల్ల అజ్ఞానం కొంత తొలగి పోయింది. ఆ అసంఖ్యాకం లైన తారకా గణం! ఆహా! సృష్టి కర్త నైపుణ్యం! సర్వం ఆ మహాను భావుడి చేతులో ఉంది. శివుడి ఆజ్ఞలేందే చీమ చిటుకు మనదు. వెఱ్ఱి ఆలోచనలే కాని మనం ఏం చెయ్య గలం?...

కమల మూలుగు కర్ణ కఠోరంగా వినబడింది. ఏమీ తోచింది కాదతనికి. నెమ్మదిగా తలుపు తీసి తోడల్లుడింటికి దారి తీశేడు. ఒక్క మాటు అశ్వినీ కుమారులు వచ్చి తోడు పడకూడదూ! ధన్వంతరి నిజ మాహాత్మ్యాన్ని ఒక నిముషం తనకిస్తే!...'భగవంతుడు నా ప్రేమను పరీక్ష చేస్తున్నాడా? ఆ మహామహుని ఉద్దేశం అదే అవుతే నేధన్యుణ్ణే. ఏమంటే నా ప్రేమ పవిత్రమైనదని ఆతనికి తెలిసి పోతుంది. అప్పుడు నా కమలకేమీ భయం ఉండదు'...నారాయణ మూర్తి తలుపు తెరిచేడు. 'భయాని క్కారణం లేదు. కొందరి కొందరికి కొంచెం ఆలస్య మవుతుంది అంతే అన్నాడు. ఓ మూలిక

తీశాడు. కల్వంలో వేసి నూరి,ముద్దజేశాడు. “నాభి దగ్గర ఈపట్టు వేయించు.’ అన్నాడు. తోడల్లుడు చెప్పిన ధైర్యవాక్యా లాతనికి నచ్చాయి. కాని తనతో గూడా నారాయణమూర్తి ఎందుకు రాకూడదూ ఓమాటు? ఆ ముక్క గూడా అనే శాడు. ‘సరేనడు’ అన్నాడు నారాయణమూర్తి. అతని భార్య జానకీ కూడా బయలు దేరింది. ఈ లోపలో ‘ఏమయిందో’ అని ఓ కంగారు. ఆత దడుగులు చురుగ్గా వేస్తో, వాళ్లు పెళ్లి నడకలు నడుస్తారేమి టనుకున్నాడు.

నారాయణమూర్తి కమల కాపట్టు వేయించి, కాస్త సేపు కూర్చుని వెళ్లిపోతో జానికమ్మతో ‘నువ్వు కూడా ఎందు కిక్కడ?’ అన్నాడు. ‘అతడలా అంటా డేమిటి?’ అనిపించింది జగన్నాథానికి.

కమల బాధ ఎక్కు వవుతోంది. సీతమ్మ అలిమేలు మంగమ్మను తలుచు కుంటూంది. ‘నీలకంఠ శాస్త్రుల్లు, చేత విభూతి పెట్టిస్తేనో’ అందామె. పార్వతీ కుంఖుం పెట్టవే అంది జానికమ్మ. జగన్నాధరావు నిర్విణ్ణుడై నిలువ బడ్డాడు. దేవతలూ దెయ్యాలూ అంటే నవ్వి తోసి పారేసే మనిషే. కాని అప్పు డేమీ అనలేదు.

వెన్నెల. నక్షత్రాలు ప్రకాసి స్తున్నాయి. నిశ్శబ్దం. మూలుగులు మాత్రం స్ఫుటంగా వినిపిస్తున్నాయి. ఏమీ తోచటంలే దాతనికి. కుర్చీలో కూలబడి కన్నులు మూసాడు. సర్వం అయోమయం. అంధకారం. ఏమిటీ అధైర్యం? తన్ను జూచి తానే నవ్వుకున్నాడు. సీతమ్మ కంట నీరుపెట్టు కుంటూంది. ‘ఏమిటీ ఈ అవివేకం మీకు? ఓరిమి వహించాలి. మనస్సు చిక్క బట్టుకోవాలి అని చెప్ప బోయాడు. కాని అలా చెప్పడం తనకే వెగటుగా తోచి ఊరుకున్నాడు. జానకమ్మ పడుకుంది వాకట్లో నులక మంచంమీద, రంగమ్మ లోపల అలాగే చలనం లేకుండా రెప్ప వెయ్యకుండా చూస్తో కూచుంది. ఎలుకల ముసలి దల్లాగే నిద్రపోతూంది.

క్యారుమని ఏడుపు వినిపించింది. ‘ఆడపిల్లరా’ అంది రంగమ్మ. విద్యుల్లత లాగ లేచింది జానకి. దూదిలా ఎగిరింది సీతమ్మ. ప్రతీవ్యక్తి లోనూ నూతనశక్తి ఒకటి బయలు దేరింది. అంతా చురుకు దనమే. నీళ్లపాయిలో నిప్పు క్షణంలో వేశారు. బొడ్డుకోత. మూడుమట్టి బెడ్డలు. మూడు కాన్లు……

జగన్నాథం కళ్లనుంచి చుక్కలు గాలేయ్.

ఎరకల్ది, రంగమ్మ, జానకి, తల్లీకూడా శిశు సంరక్షణలో మునిగి పోయారు. మూలుగు వినిపించటం లేదు. ‘కమల యేం చేస్తోంది?’ ఆ విషయం చూడవలసిన అగత్యం ఏమీలేదా?’ అనుకుంటూ ఆతడు కాస్త కనుక్కుందామని ప్రయత్నం చేశాడు కాని, ఆతని ప్రశ్నలకు సమాధానం చెప్పే టంత తీరిక ఎవరికీ లేక పోవడం చేత, చేసేదిలేక, కుర్చీలోనే నిద్ర పోయాడు.

తెల్లవారింది.

జగన్నాధరావు పురిటి గుమ్మం దగ్గిర కొచ్చాడు. తలుపు ఓరగా ఉండి ‘కమలా’ అని పిలిచి, ‘నీకు ఖులాసాగా ఉందా?’ అని అడిగాడు.

‘ఎంత జుట్టను కున్నారు!’

‘మీ అమ్మ ఆడించి ఉంచిన కొబ్బరి నూనెకు ఖర్చుం దన్న మాటే…నీకు ఏమీ నిస్త్రాణ చెయ్య లేదు కదా?’

‘ముక్కు మాత్రం పెద్దది.’

‘మరేమీ బాధలేదన్న మాటేనా నీకు?’

‘ఆ నిద్దర లోనే నవ్వు తోంది సుమండీ’

ఆశ్చర్య పోయాడు జగన్నాధ రావు. ‘నీ కాయాసం లేదు గదా?’ అని మళ్లీ అడిగి చూశాడు. ‘ఎవరి తోటీ ఆకుస్తీ? ఆపిడికిళ్లుచ్చుకుని గుద్దేస్తా వేమిటి అమ్మని? ఊ?’

జగన్నాధాని కప్పటి కర్థ మైంది. కమలకో నూతన ప్రపంచం ఆ పురిటింటి లోనే ఏర్పడింది. ఆతని కుశల ప్రశ్న లామెకు వినిపించడమే లేదు. రాత్రి పడిన ఆ వేదనంతా ఒక కల. ఆపిల్ల మాత్రమే నిజం. ఆ శిశువే సర్వమున్నూ. దుక్కి బెడ్డలమీద పడుక్కున్న పిమ్మట

శేషం

హంసతూలికా తల్పం మీద పొర్లితే అందులో ఉన్న హాయి తెలుస్తుంది. జగన్నాథం సావిట్లోకి వచ్చాడు.

రంగమ్మ చురుకుగా నడిచి వచ్చి, ఆతని చేతిలో ఓ చీనాకేసు డబ్బీని పెట్టింది.

'ఇదేమిటి ?'

'ఇంగువ'

'నా కెందుకూ ?'

'తినడానికి !......రాత్రంతా ప్రసవ వేదన పడత న్నవ్వేగా మతి !' అంటూ ఆమె చర చరా లోనికి నవ్వుతూ వెళ్లి పోయింది.


# జాతకము, ప్రశ్న

మీ జాతక చక్రముయొక్క నకలుగాని, పుట్టిన తేది జనన కాల ఘడియలుగాని, ఉత్తరము వ్రాయు కాలము వయస్సుగాని, రెండు అర చేతి ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క రూప లక్షణములు, ధనము, విద్య, భూమి, సంతానము, కళత్రము, ఉద్యోగము, జీవనము మొదలగు 25 అంశములున్ను, వర్తమాన ఫలమున్ను వ్రాయుటకు, ... రూ. 2—0—0

1 సం॥ర ఫలము క్వార్టరు రీడింగుతో నెలల వారీగా వ్రాయుటకు ... ,, 1—0—0

మీ యిష్టము వచ్చిన అయిదు ప్రశ్నలకు ... ,, 1—0—0

వి. పి. గా పంపుదుము, పోష్టు ఖర్చులు వేరు.

# పురాతన జ్యోతిష గ్రంథములు

| | | | | |
|---|---|---|---|---|
| గౌతమ సంహిత | ... | ... | వెల రూ. | 0—8—0 |
| వాంఛానాథీయము | ... | ... | ,, | 0—8—0 |
| జాతక రాజీయము | ... | ... | ,, | 1—0—0 |

పోష్టు ఖర్చులు వేరు.

ఈ మూడున్ను తాళ పత్రములనుండి యెత్తి వ్రాసి తెలుగు తాత్పర్యముతో సహా అచ్చొతించి యున్నాము. జ్యోతిషములో యిటువంటి గ్రంథములు యిదివరలో అచ్చుపడి యుండలేదని మీరే చదువుట వలన గ్రహించగలరు.

కొంపెల్ల నరసింహా శాస్త్రి.

ప్రొప్రయిటరు, **శాస్త్రి జ్యోతిషాలయము**

తుని, తూర్పు గోదావరి జిల్లా.